# గడువే లక్ష్యం

**-ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయాలి -మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్దేశిత గడువులోగా సమర్థవంతంగా,వేగంగా పూర్తి చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు)తో మంత్రి సమీక్ష నిర్వహించి, ప్రక్రియ అమలుపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గ్రామాలవారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని మంత్రి సమీక్షించారు. కొన్ని గ్రామాల్లో ప్రక్రియ మందకొడిగా సాగుతోందని గుర్తించి, వెనుకబడిన గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వలస వెళ్లిన ఓటర్లను గుర్తించి, వారిని ఫోన్‌లో సంప్రదించి ఓటరు నమోదుకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట










## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆర్ఐ స్టోర్‌ను వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ



**ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళికలతో**

# సిద్ధంగా ఉండాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



మహబూబ్‌నగర్, జూలై 18(ప్రజా జ్యోతి బ్యూరో) : ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో తలెత్తే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమగ్ర కంటింజెన్సీ (అత్యవసర) కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి, పూర్తి వివరాలతో ప్రజెంటేషన్‌కు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యానవన, నీటి పారుదల, మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీరాజ్, పశుసంవర్ధక, విద్యుత్, విద్య, వైద్యారోగ్య, మహిళా--శిశు సంక్షేమ తదితర శాఖలు ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చేపడుతున్న చర్యలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలను ఉమ్మడి జిల్లా స్థాయిలో జూలై 20న నిర్వహించే సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

# రిజిస్ట్రేషన్ సేవలు మరింత సులభం!

**-త్వరలో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి స్వంత భవనం -స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**-అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలి -జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



నాగర్ కర్నూల్ : జులై18 (ప్రజా జ్యోతి)
నాగర్‌కర్నూల్ జిల్లాకు నూతనంగా మంజూరైన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఆర్డీవో అర్చన,రెవెన్యూ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ భూమిని సందర్శించిన కలెక్టర్,భవన నిర్మాణానికి స్థలం అన్నివిధాలా అనుకూలంగా ఉందా అనే అంశాలను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థల విస్తీర్ణం,ప్రభుత్వ భూమి సరిహద్దులు,అనుసంధానం,ప్రజలకు రాకపోకల సౌలభ్యం,భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విస్తరణ అవకాశాలు,సదుపాయాల లభ్యతపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళికలతో

# సిద్ధంగా ఉండాలి

రూపంలో సమగ్రంగా వివరించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రతిపాదిత చర్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై పూర్తి సమాచారాన్ని సిద్ధంగా ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి జిల్లాలో శాఖలవారీగా సమగ్ర కంటింజెన్సీ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. జూలై 20న ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహించే సమావేశాల్లో ఇన్‌చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులు, జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమక్షంలో శాఖలవారీ కార్యాచరణ ప్రణాళికలను ప్రజెంటేషన్ రూపంలో వివరించాలని సూచించారు. వ్యవసాయ పంటల వైవిధ్యీకరణ, సాగునీటి నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్, మున్సిపల్ సేవలు, పశు సంవర్ధక రంగం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై విస్తృత చర్చలు జరపాలని, ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులు, నీటి లభ్యత, పంటల మార్పిడి తదితర అంశాలపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, జడ్పీ సీఈఓ ఇన్‌చార్జి, డీపీఓ వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు, డీఎంహెచ్‌వో డా. ఏ. శ్రీనివాసులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆర్ఐ స్టోర్‌ను వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ

మహబూబ్‌నగర్, జూలై 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) స్టోర్‌ను జిల్లా ఎస్పీ దరావత్ జానకి శనివారం వార్షికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి అవసరమైన యూనిఫాంలు, బూట్లు, బెల్టులు, క్యాపులు, రెయిన్‌కోట్లు, బ్యాడ్జీలు, ఇతర కిట్ సామగ్రి నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టోర్‌లోని రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు, సామగ్రి జారీ--స్వీకరణ వివరాలను తనిఖీ చేసి నిర్వహణ విధానంపై సమీక్ష నిర్వహించారు.స్టాక్ నిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. వినియోగానికి పనికిరాని లేదా పాడైన సామగ్రిని నిబంధనల ప్రకారం తొలగించి, అవసరమైన పోలీసు కిట్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణకు అవసరమైన సామగ్రి కొరత లేకుండా అందించడం వల్ల వారి పనితీరు మరింత సమర్థవంతంగా ఉంటుందని ఎస్పీ జానకి పేర్కొన్నారు. ఈ తనిఖీలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణయ్య, నగేష్, ఆర్ఎస్ఐ సత్యం, స్టోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో అర్హులందరి పేర్లు నమోదు వేగవంతం చేయాలి...మంత్రి జూపల్లి

### 100 శాతం నమోదు పూర్తి చేసిన బీఎల్‌వోలు, బీఎల్ఏలకు రూ.10 వేల ప్రోత్సాహకం.. రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచన



చిన్నంబావి, జూలై 18 (ప్రజాజ్యోతి )

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం చిన్నంబావి మండలంలోని పెద్ద దగ్గడ గ్రామంలో పర్యటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు బూత్ లెవల్ ఆఫీసర్లు బీఎల్‌వోలు, బూత్ లెవల్ ఏజెంట్లు బీఎల్ఏలు, మండల అధికారులతో సమావేశమైన ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.గ్రామాల వారీగా ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన మంత్రి, జూపల్లి కొన్ని గ్రామాల్లో నమోదు ప్రక్రియ ఆశించిన వేగంతో సాగడం లేదని పేర్కొన్నారు. వెనుకబడిన గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి అర్హుడైన ఓటరు వివరాలను నమోదు చేయాలని సూచించారు.ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని బీఎల్‌వోలు,బీఎల్ఏలకు స్పష్టం చేశారు.వలస వెళ్లిన ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వారి నమోదు ప్రక్రియ పూర్తి చేయించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా సమర్థవంతంగా పూర్తి చేసిన బీఎల్‌వోలు, బీఎల్ఏలను నగదు బహుమతులతో ప్రోత్సహిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే కొన్ని జిల్లాల్లో ఈదురుగాలులు, భారీ వర్షాల ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండి పంటల రక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, బగ్గారి నరసింహారెడ్డి సింగల్ విండో చైర్మన్, మండల తహశీల్దార్ శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యదర్శులు బీఎల్‌వోలు, బీఎల్ఏలు, గ్రామ పంచాయతీ వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు బీచ్‌పల్లి యాదవ్, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషనయ్య,కే లక్ష్మయ్య,మాజీ ఎంపిటిసి కె చంద్రయ్య, చంద్రశేఖర్ యాదవ్, సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గడువే లక్ష్యం



ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా అత్యంత సమర్థవంతంగా పూర్తి చేసిన బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్లను ప్రోత్సహించేందుకు నగదు బహుమతులు అందజేస్తామని మంత్రి ప్రకటించారు. తొలి బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000 అందజేస్తామని తెలిపారు. ఈ ప్రోత్సాహకాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు బి ఎల్ వోలు బిఏలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ సేవలు మరింత సులభం!



అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తహసిల్దార్ను ఆదేశించారు.నూతన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవనం ఆధునిక సౌకర్యాలతో నిర్మించబడేలా అనువైన స్థలాన్ని మంజూరుకు కావలసిన ప్రతిపాదనల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతి పాదనలు,సాంకేతిక అనుమతులు,స్థలానికి సంబంధించిన రికార్డులు,పరిపాలనా ప్రక్రియలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు.జిల్లా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రత్యేక భవనం నిర్మించడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత వేగవంతంగా,పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయని,భవనం పూర్తయితే ప్రజలు ఒకేచోట రిజిస్ట్రేషన్ సేవలను సౌకర్యవంతంగా పొందగలరని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్,నాగర్ కర్నూల్ తాహసిల్దార్ తబితా రాణి,సబ్ రిజిస్టార్,రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డిని పరామర్శించిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మహబూబ్ నగర్ జూలై 18( ప్రజా జ్యోతి బ్యూరో ): తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్, మాజీ ఎమ్మెల్యే సీతా దయాకర్ రెడ్డి గుజరాత్ పర్యటనలో ప్రమాదవశాత్తు గాయపడగా, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. గత శనివారం గుజరాత్ పర్యటనలో భాగంగా ద్వారకలోని రుక్మిణి దేవాలయాన్ని సందర్శిస్తున్న సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మెట్లపై నుంచి జారి పడిన సీతా దయాకర్ రెడ్డికి ముఖం, చేయి, కాలికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆమెను హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డితో పాటు డాక్టర్ సురేందర్ రెడ్డి, కొత్తపల్లి మాసన్న ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆమె త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.



# జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడిగా పుట్టపాగ వెంకటస్వామి

**-ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక**
**-జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం**
**-పుట్టపాగ వెంకట్ స్వామి**



**నాగర్ కర్నూల్ : జులై 18 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం సొసైటీ ఎన్నికల అధికారి నారాయణరెడ్డి,యం.సందీప్‌ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశ భవనంలో ఎన్నికలు నిర్వహించారు. 11 మంది డైరెక్టర్లకు గాను ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కాగా అధ్యక్షుడిగా పుట్టపాగ అధ్యక్షుడిగా వెంకటస్వామి,ఉపాధ్యక్షుడిగా మునగాల చంద్రశేఖర రావు,ప్రధాన కార్యదర్శిగా కందికొండ మోహన్,ట్రెజరర్గా సురేష్ రావు లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సభ్యులుగా కే.ఎస్. సురేష్,ఖానాపురం ప్రదీప్,రాజేష్ కుమార్ గౌడ్, గబ్బి సత్యనారాయణ,మహమ్మద్ దర్వేష్,కొండ కింది మాధవరెడ్డి,తిప్పర్తి విజయ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.25 మంది సొసైటీ సభ్యులకు గాను 20 మంది ఈ ఎన్నికలలో హాజరయ్యారు.

**-జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం**
**-పుట్టపాగ వెంకట్ స్వామి**

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వెంకట్ స్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా అందరితో కలిసి ముందుకు వెళ్తానని గతంలో సొసైటీ ఆధ్వర్యంలో 80 శాతం పనులు ముందుకు తీసుకెళ్లారని కొత్తగా ఏర్పడ్డ కమిటీ అందరి సహకారంతో ముందుకువెళ్లి జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తామన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన నాగర్ కర్నూల్ వర్కింగ్ జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు పుట్టపాక వెంకట్ స్వామి తోపాటు కార్యవర్గ సభ్యులను మాజీ అధ్యక్షుడు మహ్మద్ అహమదుల్లా ఖాన్ ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం మాజీ అధ్యక్షుడు అహమదుల్లా ఖాన్ సేవలను సొసైటీ సభ్యులు కొనియాడి ప్రధానంగా సొసైటీకి స్థలాన్ని సాధించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్య 80% పూర్తి చేయడం జరిగిందని,సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా 15 సంవత్సరాలు సేవలు అందించిన అహమదుల్లా ఖాన్, ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల దినకర్ రావు, జెమిని సురేష్,సురేష్ రావు,సొసైటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి వారందరిని ఆదర్శంగా తీసుకొని వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించే విధంగా కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు వెంకట్ స్వామి అన్నారు.



# నర్వ పెద్ద చెరువులో చేపల చెరువుల నిర్మాణం అడ్డుకున్న రైతులు

**పనులను అడ్డుకుంటే చంపుతామని**
**బెదిరింపులు జిపిఓ ఆరోపణ**
**చెరువుల నిర్మాణ పనుల వద్ద హిటాచీల**
**తాళాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు**
**జిల్లా మష్య శాఖ , ఇరిగేషన్ రెవెన్యూ**
**అధికారులకు ఫిర్యాదు**
**నేను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు తాసిల్దార్ మల్ రెడ్డి**

**నర్వ జులై 18 ప్రజాజ్యోతి**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని పెద్ద చెరువులో 32 ఎకరాలలో మత్స్య శాఖ మంజూరు చేసిన రెండు కోట్ల నిధులతో చేపల చెరువులను నిర్మిస్తున్న పనులను శనివారం నర్వ ఉందే కోడు గ్రామస్తులు రైతులు వెళ్లి జరుగుతున్న పనులను అడ్డుకున్నా రూ ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు తీలేటి హనుమంత రెడ్డి, జగన్నాథం, ఆయా గ్రామాల రైతులు ఎండి ఫజల్,. దండు అయ్యప్ప, వావిల నరేందర్ రెడ్డి, శరణప్ప సంబంధిత చాపల చెరువు గుత్తేదారులతో మాట్లాడుతూ, ఈ చెరువు కింద 400 ఆయకట్టు భూములకు నీరు అందించే ఈ పెద్ద చెరువులో భూములు కొనుగోలు ఎవరిని అడిగి చేసావని ప్రశ్నించారు, చెరువులో ఇంత పెద్ద విశాలమైన చేపల చెరువు కట్టల నిర్మిస్తే మా చెరువులో నీటి సామర్థ్యం ఆయకట్టు రైతులు తీవ్ర నష్టానికి గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు, అసలు మీకు పర్మిషన్ ఇచ్చిన అధికారులు ఎవరు చూపించండి అని ప్రశ్నించారు వారు ఎలాంటి పర్మిషన్ చూపలేదు, దీంతో రైతులు అక్కడే బైఠాయించి వెంటనే పనుల నిలిపివేయాలి జెసిపి ట్యాచీలను షేర్ చేసి పోలీస్ స్టేషన్ తరలించాలని డిమాండ్ చేశారు, అక్కడికి చేరుకున్న పోలీసులు ఇటాచిల మిషన్లను బయటికి పంపించి మళ్లీ పనులను ప్రారంభించకూడదని హిటాచిల తాళం చేతులను , పోలీసులు స్వాధీనం పరుచుకున్నారు, గ్రామ రైతులు మాట్లాడుతూ ఇంత పెద్ద పెద్ద చేపల చెరువు లను నిర్మిస్తే చెరువులో నీటి నిలువ సామర్థ్యం తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు, భూములను కొనుగోలు చేసే ముందు ఈ చెరువులో భూములలో చేపల చెరువులనే నిర్మిస్తామని ఎందుకు మాకు తెలుపలేదని ఆ గ్రామాల రైతులు. ఈ భూములను కొనుగోలు చేసిన పట్టాదారునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు, తక్షణమే పనులను ఆపాలని అందరూ ఆయా గ్రామాల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు, సంబంధిత గుత్తేదారు, రవికుమార్ మాట్లాడుతూ మత్స్యకారుల కోసం మంజూరైన ఈ చేపల చెరువులను మంత్రి వాదుటి శ్రీహరి గారి అనుమతులతో నిర్మిస్తున్నామని చెప్పినప్పటికీ ఈ గ్రామ రైతులు మంత్రి రావాలి అంతవరకు పనులను నిలిపివేయాలంటూ డిమాండ్ చేశారు, జరుగుతున్న పనుల వద్ద యంత్రాలను నిలిపివేశారు, చేపల చెరువులంటే ఏదో చిన్నచిన్న ఉంటావ్ అనుకున్నాము కానీ ఒక్కొక్క చెరువు 10 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించడం వలన పైనుంచి చెరువులోనికి వచ్చే వరద నీటి కి అడ్డమవుతాయని ఈ చాపల చెరువు లను మా చెరువులో నిర్మించడం అవసరం లేదు అని గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, ఈ భూములను మీరు కొన్నట్లయితే ఏదైనా వ్యవసాయం, పండ్ల తోటలకు పెట్టుకోవాలని రైతులు డిమాండ్ చేశారు, చేపల చెరువుల వలన భవిష్యత్తులో చెరువు నీళ్లంతా అపరిశుభ్రంగా మారి ఈ ప్రాంత పశు వులకు నీరు తాగడానికి కూడా వీల్జ కాకుండా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు చెరువులు తోవ్వడానికి మీకు పర్మిషన్ ఎక్కడుంది, అంటూ నిలదీశారు, సంబంధిత తాసిల్దారును ఈ పర్మిషన్ ఇచ్చిన విషయంపై వివరణ కోరగా తామేలాంటి పర్మిషన్ ఇవ్వలేదని జరుగుతున్న పనులను ఆపాలని కూడా నేను ఆదేశించడం జరిగిందన్నారు, అయినా అక్రమంగా అధికార బలముతో ఈ విశాలమైన చేపల చెరువులను తవ్వుతూ చెరువు నీటి నిలువ సామర్థ్యాన్ని తగ్గించే విధంగా జరుగుతున్న ఈ పనులను తక్షణమే నిలుపా అన్నారు, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చి పనులను నిలిపివేసి జేసిబిలను బయటికి పంపించి వాటి తాళాలను పోలీసులు తీసుకువెళ్లారు, చేపల చెరువు గుత్తేదారులు, మంత్రి గారి ఆదేశాల మేరకు మేము చెరువుల నిర్మిస్తున్నామని మాకు చేపల చెరువుల మంజూరయ్యాయనిఅన్నారు, చేపల చెరువుల వలన భవిష్యత్తులో ఈ ప్రాంత యువతకు మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కూడా ఉంటాయని తెలిపారు, ఈ ప్రాంత రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చెరువు నీటిని చెరువులోకి వెళ్లేందుకు సైడ్ నుండి కాలువలు తీసి పైనుంచి వచ్చే వరద నీటిని చెరువులోనికి చేరే విధంగా చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నర్వ ఉండే గోడు గ్రామాల రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు...






## ప్రభుత్వ ఆసుపత్రిలో టీ-హబ్, రేడియాలజీ హబ్‌లను పరిశీలించిన జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి




**మహబూబ్‌నగర్, జూలై 17 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డా. ఏ. శ్రీనివాసులు శనివారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని టీ-హబ్, రేడియాలజీ-హబ్‌లను సందర్శించి సేవల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, ప్రజలకు అందిస్తున్న ల్యాబ్ సేవల గురించి ఆరా తీసి, సేవల నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. రోగులకు నాణ్యమైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అలాగే సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా. బి. శంకర్, డా. రాజు, సుభాష్ చంద్రతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ నిర్లక్ష్యంపై ప్రభుత్వాన్ని నిలదీసిన బీజేపీ

**-రూ.2 కోట్ల సామగ్రి గల్లంతుపై విచారణ జరపాలి..**
**-ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ చోరీ ఘటనపై ఆగ్రహం**

**చిన్నంబావి, జులై 17 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ చోరీ జరిగిన ఘటన రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని బీజేపీ నాయకులు విమర్శించారు. ఘటన స్థలాన్ని శనివారం పరిశీలించిన వారు, వరుస చోరీలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. చోరీకి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి రైతుల ఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య మాట్లాడుతూ, ఇదే ప్రాంతంలో ఇది మూడో చోరీ ఘటన అని, వరుస దొంగతనాలు జరిగినా భద్రతా చర్యలు చేపట్టకపోవడం ప్రభుత్వ వైఫల్యమన్నారు. రైతుల అవసరాలకు నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ, చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి బలైందన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన పథకం నిర్వహణలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. గతంలో కొత్త మోటార్లు అమర్చిన తర్వాత పాత మోటార్లు, ఇతర సామగ్రి ఏమయ్యాయో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దాదాపు రూ.2 కోట్ల విలువైన సామగ్రి గల్లంతైందని ఆరోపిస్తూ దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.తాలూకా కన్వీనర్ మేకల శ్రీనివాసులు మాట్లాడుతూ, లిఫ్ట్ ఇరిగేషన్‌కు కనీస భద్రత లేకపోవడం వల్లే వరుస చోరీలు జరుగుతున్నాయని అన్నారు. వెంటనే ప్రహరీ గోడ నిర్మించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాచ్‌మెన్‌లను నియమించాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి మేకల చెన్నయ్య, దాసరి నారాయణ, సంపత్‌కుమార్, గోపినాయుడు, జింకల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 20న భవన నిర్మాణ కార్మికుల జిల్లా కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయండి.

### బండమీది బలరాం సిఐటియు జిల్లా కార్యదర్శి

నారాయణపేట ప్రతినిధి జూలై 18)ప్రజా జ్యోతి)

జులై 20న సోమవారం రోజు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతు జరిగే నారాయణపేట జిల్లా కలెక్టర్ ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం పిలుపునిచ్చారు .శనివారం రోజు సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు .భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అందిస్తున్న స్కీములను రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పిందని దీని వల 346 కోట్లు బోర్డు నుండి బదిలి చేసిందన్నారు.అదేవిధంగా కార్మికులకు ఉపయోగం లేని సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దు చేయాలని కోరుతూ ఈ ధర్నా జరుగుతుందన్నారు. భవన్ నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా లేబర్ అధికారి కార్యాలయంలో వివిధ స్కీములకు అప్లై చేసిన 600 కు పైగా పెండింగ్ ఫైల్ను సంవత్సరాలకొద్ది ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని నిర్వీరం చేసే కుట్ర చేస్తున్నదని విమర్శించారు.జీవో 12 ద్వారా సంక్షేమ బోర్డు స్కీములన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి, 346 కోట్ల రూపాయలు




ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పనంగా అందజేశారని విమర్శించారు .భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని కోరుతూ ఈ ధర్నాకు జిల్లావ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు నరహరి, సిపిఎం సోషల్ మీడియా నారాయణపేట పట్టణ కన్వీనర్ సోఫీ మజార్ హుస్సేన్ తదితరులు ఉన్నారు

# వాహనాలను ఎల్లప్పుడూ కండిషన్‌లో ఉంచుకోవాలి

నారాయణపేట ప్రతినిధి జూలై 18 (ప్రజా జ్యోతి)

నారాయణపేట జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో శనివారం రోజు మీా, ఆర్ఐ విజయభాస్కర్ పోలీసు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. విధుల్లో ఉపయోగించే ప్రతి పోలీసు వాహనం ఎల్లప్పుడూ సాంకేతికంగా మెరుగైన స్థితిలో ఉండేలా చూసుకోవాలని, వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని పోలీసు డ్రైవర్లకు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోలీసు వాహనాలు అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అందువల్ల వాటిని ప్రతిరోజూ శుభ్రపరచడంతో పాటు ఇంజిన్, బ్రేకులు, టైర్లు, లైట్లు, సైరన్, బ్యాటరీ తదితర భాగాలను క్రమం తప్పకుండా పరిశీలించాలి తెలిపారు. చిన్నచిన్న లోపాలు కనిపించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించాలని సూచించారు.వాహనాలను నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు



డ్రైవర్లు పూర్తి ఏకాగ్రతతో వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు డ్రైవర్లు ప్రజలకు ఆదర్శంగా ఉండేలా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి సందర్భంలో పాటించాలని కోరారు.వాహనాలకు సంబంధించిన రికార్డులు, ఇంధన వినియోగం, సర్వీసింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ నిర్వహణలో పారదర్శకత పాటించాలని సూచించారు. పోలీసు వాహనాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటే అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించి ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. ఈ తనిఖీ సందర్భంగా పోలీసు డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

### మాజీ అధ్యక్షులు హరి నారాయణ భట్టడ్.

నారాయణపేట ప్రతినిధి జూలై 18 (ప్రజా జ్యోతి)

లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తామని నారాయణపేట మాజీ అధ్యక్షులు హరి నారాయణ భట్టాడ్ అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఏ ఆధ్వర్యంలో ఎస్.ఆర్.గార్డెన్‌లో శనివారం నిర్వహించిన 48వ ఇన్‌స్టాలేషన్ నైట్ సర్మనీ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా భావమే పరమావధి.యొక్క ప్రధాన ఉద్దేశ్యం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారి బాధ్యతల స్వీకారం, అలాగే కొత్త సభ్యులను లయన్స్ క్లబ్‌లోకి ఆహ్వానించారు. సమాజ సేవకు అంకితభావంతో పనిచేసే లయన్స్ క్లబ్ కుటుంబంలో కొత్త సభ్యులు చేరడం ఎంతో ఆనందదాయకమైన విషయం. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన లయన్ రవికుమార్ గౌడ్ అధ్యక్షుడిగా, లయన్ మోహన్ కుమార్ కోన కార్యదర్శిగా, లయన్ రాజేష్ పోలేపల్లి కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ఎస్. చక్రవర్తి ,లయన్ ఉదయ్ గౌడ్ నూతన సభ్యులుగా లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఏ లో అధికారికంగా సభ్యత్వం స్వీకరించారు.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గం సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.వారి నాయకత్వంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఏ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నారు.




# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మహబూబ్‌నగర్, జూలై 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్‌పల్లిలో ఉన్న ఎస్సీ బాలుర వసతి గృహాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వసతి గృహ ప్రాంగణం, వంటశాలను పరిశీలించిన ఆయన విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిశుభ్రత, వసతి గృహ నిర్వహణ తీరును సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన అదనపు కలెక్టర్ వసతి, భోజనం, పారిశుధ్యం, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను మెరుగ్గా అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వసతి గృహాల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సూచించారు.

# వర్షాభావంలో ఉద్యాన పంటలకు నీటి సంరక్షణే కీలకం

### -జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.వెంకటేశం

నాగర్ కర్నూల్ : జూలై 18 - ప్రజా జ్యోతి

బిందు సేద్యం,మల్చింగ్‌తో పరిమిత నీటిని పొదుపుగా వినియోగించాలని,కూరగాయలు, పండ్ల తోటలు,ఆయిల్ పామ్ తోటలను నీటి పొదుపు పద్ధతులతో సంరక్షించాలని ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం అన్నారు. శనివారంబిజినపల్లి మండలంలోని లింగసానిపల్లి గ్రామంలో రైతు శ్రీశైలం కూరగాయల తోటను ఉద్యాన శాఖ అధికారులు పరిశీలించి ప్రభుత్వ మల్చింగ్,బిందు సేద్యం సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని,బిందు సేద్యానికి కేటగిరీ ఆధారంగా 70% నుంచి 90% వరకు సబ్సిడీ ఉంటుందని, మల్చింగ్ కుఎకరానికి 8,000,హెక్టారుకు రూ.20,000 వరకు రాయితీ ప్రభుత్వం ఇస్తుందనన్నారు.సస్యరక్షణ చర్యలు,సూక్ష్మ పోషకాల పిచికారీలతో అధిక దిగుబడి సాధ్యమన్నారు.తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలో లేత ఆయిల్ పామ్ తోటను పరిశీలించిన అధికారులు ఆయిల్ పామ్ రైతులు బిందు సేద్యంతో నీటిని పొదుపుగా వినియోగం చేసుకొని నీటికొరతలో ఆధునిక సాగు పద్ధతులు రైతులకు వరం లాంటిదని అన్నారు.



# గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించాలి

### -విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యానికి తావులేదు
### -జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ : జులై 18 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ శనివారం ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా,వసతి,భోజజనం,ఆరోగ్య సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు.పాఠశాలకు చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు విద్యార్థులు,ఉపాధ్యాయులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాలలోని వివిధ విభాగాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,సమాజంలోని మైనార్టీ,వెనుకబడిన, పేద వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రభుత్వం గురుకుల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని పట్టణ ప్రాంతాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా విద్య వసతి,పోషకాహారం,క్రీడలు,వైద్య సేవలు,ఆధునిక సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.గురుకుల విద్యాసంస్థలు కేవలం విద్యను బోధించే కేంద్రాలు మాత్రమే కాక విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే వేదికలని ఇక్కడచదువుతున్న ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషిచేయాలని క్రమశిక్షణ,అంకితభావంనిరంతరశ్రమ ఉంటే లక్ష్యాలను సాధించవచ్చని,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని,విద్యతో పాటు ఆరోగ్యం,పోషకాహారం,మానసిక వికాసం, వ్యక్తిత్వ వికాసం,క్రీడా నైపుణ్యాల అభివృద్ధికికూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.
ఆరోగ్యవంతమైన విద్యార్థులే మంచి ఫలితాలు సాధించగలరని ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి విద్యార్థికి నాణ్యతతో అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని విద్యార్థుల ఆరోగ్యంతో రాజీపడకూడదని,ఆహార పదార్థాల నాణ్యత,పరిశుభ్రత,భద్రతా ప్రమాణాలలో నిరం-తర పర్యవేక్షణ ఉండాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడమే కాక వారిలో నైతిక విలువలు,క్రమశిక్షణ,సామాజిక బాధ్యత,నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా మార్గనిర్దేశం చేయాలని,వారి ప్రతిభను గుర్తించి వివిధ






రంగాల్లో ప్రోత్సహించాలని,పోటీ పరీక్షలు, ఉన్నత విద్య అవకాశాలపై అవగాహన కల్పించి,విద్యార్థులప్రతి సామర్థ్యాన్ని వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన,హాస్టల్ నిర్వహణ, పరిశుభ్రత,తాగునీటి సదుపాయం,భద్రత చర్యల విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదని,విద్యార్థులుసురక్షితమైన,ప్రశాంతమైన,పరిశుభ్రమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని,విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించే విధంగా స్పందనాత్మక వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం వెచ్చిస్తున్న ప్రతి రూపాయి లక్ష్యానికు అనుగుణంగా వినియోగించబడాలని,నాణ్యత,క్రమశిక్షణ,ఫలితాలలో రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని,ప్రతి అధికారి, ఉపాధ్యాయులు సేవాభావంతో పనిచేయాలనిఅన్నారు.కలెక్టర్ వెంట ఇంచార్జ్ మైనార్టీ సంక్షేమ అధికారిని రాజేశ్వరి,ఆర్డిఓ అర్చన,తహసిల్దార్ తబితా రాణి,ప్రిన్సిపల్ ఉపాధ్యాయులున్నారు.

## ఎల్‌నినో పరిస్థితులపై సమీక్ష సమావేశం

### - అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి
### - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ జిల్లా జూలై 18 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులపై ఈ నెల 20న జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో, అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లు, ప్రత్యేక అధికారులు,ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులు, చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశాల నిర్వహణపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ...., ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ (సోమవారం) ఉమ్మడి జిల్లా స్థాయిలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అధ్యక్షతన సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో వర్షాభావ పరిస్థితులు, తాగునీటి వనరుల లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, వ్యవసాయ, ఉద్యాన పంటల ప్రస్తుత పరిస్థితి, ప్రత్యామ్నాయ పంటల సాగు అవకాశాలు, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ సరఫరా, పశువులకు మేత, తాగునీటి ఏర్పాట్లు, నీటి సంరక్షణ చర్యలు, ఇతర శాఖల వారీగా చేపట్టిన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.
సంబంధిత శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన తాజా గణాంకాలు, క్షేత్రస్థాయి సమాచారం, చేపట్టిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికతో సమావేశానికి హాజరు కావాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. ప్రభుత్వానికి వాస్తవ పరిస్థితులను నివేదించేలా పూర్తి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.నాగర్‌కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సోమవారం నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు, తాగునీటి లభ్యత, జలాశయాల్లో నీటి నిల్వలు, వ్యవసాయ, ఉద్యాన పంటల పరిస్థితి, భూగర్భ జలాల స్థితి, విద్యుత్ సరఫరా, పశుసంవర్ధక శాఖ చర్యలు, నీటి సంరక్షణ కార్యక్రమాలు తదితర అంశాలపై శాఖల వారీగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసి సమగ్రంగా వివరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.అదేవిధంగా సమావేశంలో చర్చించే ప్రతి అంశానికి సంబంధించి తాజా నివేదికలు, గణాంకాలు, కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంగా ఉంచాలని, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల అమలుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అరుణ రెడ్డి, వివిధ నీటిపారుదల, వ్యవసాయ, మిషన్ భగీరథ, శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉండేకోడ్ హై స్కూల్ అన్నదాన కార్యక్రమం





**నర్వ. జులై 18 ప్రజా జ్యోతి**
నర్వ మండల పరిధిలోని ఉండేకోడ్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఆవరణలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు గ్రామస్తులకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఉండేకోడ్ గ్రామ నివాసి కీర్తిశేషులుబ గడ్డమీద గౌడపంగా మొదటి వర్ధంతి సందర్భంగా గడ్డమీది మాధవి లత మల్లేష్ గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ కీర్తిశేషులు మా తండ్రి ప్రతి వర్ధంతికి పాఠశాలకు తన వంతుగా ఏదో రకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతోపాటు గ్రామ సర్పంచ్ జగన్నాథ్ ఉప సర్పంచ్ రాజు ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు

## జన జాగరణ యాత్రను విజయవంతం చేద్దాం

### టీజీ ఈ జెఏసి జిల్లా చైర్మన్ ఎం నరసింహారెడ్డి

నారాయణపేట ప్రతినిధి జూలై 18 (ప్రజా జ్యోతి)
కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్ సీపీ ఎస్సీయూ అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన జాగరణ యాత్ర రేపు ఉదయం నారాయణపేట పట్టణానికి చేరుతుందని ఈ యాత్రను విజయవంతం చేయాలని జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులను టీజీ ఈ జెఏసి పక్షాన జిల్లా చైర్మన్ ఏం నరసింహారెడ్డి అదనపు ప్రధాన కార్యదర్శి వై జనార్దన్ రెడ్డి కో చైర్మన్లు వెంకటస్వామి, రెడ్డప్ప, రామ్ గోపాల్, సూర్యచంద్ర,సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానం వలన ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలు పడుతున్న అవస్థలను నివారించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వెంటనే సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని వారు పేర్కొన్నారు. రేపటి జనజాగరణ యాత్రలో ఉద్యోగ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర ఉదయం 9:30 గంటలకు శాసనపల్లి రోడ్డు లోని లక్ష్మీ బంకెటాల్ నుండి బయలుదేరి మున్సిపల్ పార్కు నుండి అంబేద్కర్ కూడలి కి అక్కడి నుండి సత్యనారాయణ కమన్ చౌరస్తాకు చేరి పాత బస్టాండ్ కూడలిలో యాత్ర వివరాలను స్థితప్రజ్ఞ గారు వివరిస్తారని వారు తెలిపారు. అక్కడి నుండి యాత్ర సుభాష్ రోడ్డు ద్వారా దామరా గిద్ద వైపుకి బయలుదేరుతుందని తెలిపారు. యాత్ర అనంతరము వచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పట్టణంలోని నగరేశ్వర దేవాలయం ఆవరణలో భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.



M. నర్సింహా రెడ్డి
TGJAC చైర్మన్
నారాయణ్ పేట జిల్లా



శ్రీ. జనార్ధన్ రెడ్డి
TGJAC అదనపు ప్రధాన కార్యదర్శి
నారాయణ్ పేట జిల్లా

# శ్రీశైలం జలాశయంలో నీటి నిలువలు తక్కువ

**-- ప్రస్తుతం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద సాగునీటి విడుదలకు అవకాశం లేదు**
**-- తాగునీటికే తొలి ప్రాధాన్యం... రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి**
**-- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ జూలై 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**
ప్రస్తుత వానాకాలంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎగువ ప్రాంతాల్లో తగినంత వర్షపాతం నమోదు కాకపోవడం, శ్రీశైలం జలాశయానికి ఆశించిన స్థాయిలో వరద జలాలు చేరకపోవడం వల్ల నాగర్ కర్నూల్ జిల్లాలో సాగునీటి పరిస్థితి క్లిష్టంగా మారిందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి సరఫరాను నిరంతరాయంగా కొనసాగించడమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, అందువల్ల మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకం (ఎంజీకేఎల్ఐఎస్) పరిధిలోని ఆయకట్టుకు ప్రస్తుతం సాగునీటిని విడుదల చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.జిల్లా సాగునీటి శాఖ ప్రధాన ఇంజనీర్ సమర్పించిన నివేదికను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...., కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 4.51 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని వినియోగించేలా ప్రణాళిక రూపొందించబడిందని తెలిపారు. ఈ పథకంలో రేగుమాన్‌గడ్డ, జొన్నలబొగుడ, గుడిపల్లిగట్టు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మూడు ఎత్తిపోతల దశల ద్వారా నీటిని ఎత్తిపోసి ఆయకట్టుకు సాగునీరు గతంలో అందించే వారని వివరించారు.అయితే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా శ్రీశైలం జలాశయానికి గణనీయమైన వరద ప్రవాహాలు రాకపోవడంతో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో మొత్తం స్థూల నీటి నిల్వ 41.45 టీఎంసీలు ఉన్నప్పటికీ, అందులో 30 టీఎంసీలు డెడ్ స్టోరేజ్ కావడంతో వాస్తవంగా వినియోగించదగిన జీవ జల నిల్వ కేవలం 11.45 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉందని ,ఇదిలా ఉండగా, మిషన్ భగీరథ ద్వారా జిల్లాతో మహబూబ్నగర్ జిల్లా పాటు సంబంధిత ప్రాంతాలకు తాగునీటి సరఫరా కోసం ప్రతి సంవత్సరం 7.12 టీఎంసీల నీటిని కేటాయించడం జరుగుతుందని, ఇప్పటికే జూన్ 1 నుంచి జూలై 18 వరకు 1.363 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం వినియోగించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించడం ప్రభుత్వ బాధ్యత కాబట్టి, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని ఆ అవసరాలకే వినియోగించాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు.
కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలోని ఎల్లూరు, గుడిపల్లిగట్టు,జొన్నలబొగుడ, సింగోటం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లలో ప్రస్తుతం కలిపి కేవలం 2.23 టీఎంసీల నీటి నిల్వ మాత్రమే ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో సాగునీటి విడుదల చేస్తే భవిష్యత్తులో తాగునీటి అవసరాలు కూడా సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని, ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి కొత్తగా వరద జలాలు వచ్చే వరకు ఎంజీకేఎల్ఐఎస్ఆయకట్టుకు సాగునీటి విడుదల సాధ్యం కాదని స్పష్టం చేసిన కలెక్టర్, భవిష్యత్తులో వర్షపాతం పెరిగి జలాశయంలో నీటి నిల్వలు మెరుగుపడితే పరిస్థితిని సమీక్షించి ప్రభుత్వ నిర్ణయం మేరకు సాగునీటి విడుదలపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ నేపథ్యంలో జిల్లాలోని రైతాంగం పరిస్థితిని అర్థం చేసుకుని అధిక నీటి అవసరమయ్యే వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, సాగునీటి శాఖల అధికారులు గ్రామాల వారీగా రైతులకు విస్తృత అవగాహన కల్పించి, పంటల మార్పిడి, నీటి పొదుపు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, నీటి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన నిర్ణయాలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం జలాశయానికి వరద జలాలు చేరి నీటి నిల్వలు పెరిగిన వెంటనే పరిస్థితిని సమీక్షించి సాగునీటి విడుదలపై తదుపరి నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు ప్రజలు, రైతులు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకుని ప్రభుత్వానికి,జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, నీటిని పొదుపుగా వినియోగిస్తూ తాగునీటి సంరక్షణకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ శనివారం సాయంత్రం పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## జూలై 25లోపు అఫిలియేషన్ పూర్తి చేసుకోవాలి



**మహబూబ్‌నగర్, జూలై 18 ( ప్రజా జ్యోతి బ్యూరో):**
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సభ్యుల సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చిలుక రమణి పలు కీలక సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ జనరల్, ఒకేషనల్ జూనియర్ కళాశాలలు ఈ నెల 25వ తేదీలోపు అఫిలియేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు.
ప్రతి కళాశాలలో తప్పనిసరిగా గ్రంథాలయం ఉండాలని, సైన్స్ కళాశాలల్లో నాలుగు ప్రయోగశాలలు (ల్యాబ్‌లు) ఏర్పాటు చేయాలని సూచించారు. జూలై 25 తర్వాత టాస్క్‌ఫోర్స్ బృందాలు జిల్లాలోని ప్రతి కళాశాలను తనిఖీ చేసి నిబంధనల అమలును పరిశీలిస్తాయని హెచ్చరించారు. సమావేశంలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా అధ్యక్షుడు విజేత వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, వివిధ ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సభ్యులు, జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయ సూపరింటెండెంట్ సందీప్ రెడ్డి, సిబ్బంది సాదిక్, అలీ, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలను రాజకీయం చేయొద్దు

**మహబూబ్ నగర్ జూలై 18 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**
ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా రాజకీయ విమర్శలు చేయడం సరికాదని బీఆర్టీయూ జిల్లా నాయకులు అన్నారు. శని వారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ఐఎన్‌టీయూసి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఆటో డ్రైవర్లకు గుర్తింపు లభించిందని, వారి సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టారని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు. ఆటో కార్మికుల అసలు సమస్యలపై మాట్లాడకుండా ఐఎన్‌టీయూసి నాయకుడు రాములు వ్యక్తిగత విమర్శలకు దిగడం బాధాకరమన్నారు. ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలాలు కల్పించడంలో శ్రీనివాస్ గౌడ్ కీలక పాత్ర పోషించారని, ఆయన వల్ల అనేక కుటుంబాలు ప్రయోజనం పొందాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ఆర్థిక ఇబ్బందులతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పుడు పట్టించుకోని వారు ఇప్పుడు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ఆరోపణలు చేయడం తగదన్నారు. మరోసారి ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.బీఆర్టీయూ నాయకుడు బాబామియా మాట్లాడుతూ, ఆర్టీసీ అధికారులు ఆటోలను తొలగించాలని ప్రయత్నించినప్పుడు తాము ఆందోళన చేపట్టగా పోలీసు అధికారులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అక్కడికి వచ్చి ఆర్టీసీ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించారని చెప్పారు. ఆ సమయంలో ఆయన రాజకీయాలు చేయకుండా కార్మికుల పక్షాన నిలిచారని పేర్కొన్నారు. అలాగే ఆటో డ్రైవర్లకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఆటో ట్యాక్స్ రద్దు వంటి నిర్ణయాలు కూడా శ్రీనివాస్ గౌడ్ హయాంలోనే అమలయ్యాయని గుర్తు చేశారు.



## జడ్పీటీసీ, ఎంపీటీసీల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్పంచులకు ఓటు హక్కు కల్పించాలి

**: పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి**

**మహబూబ్‌నగర్ న్యూటౌన్, జూలై 18( ప్రజా జ్యోతి బ్యూరో)**
: ఎమ్మెల్సీ ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీల మాదిరిగానే గ్రామ సర్పంచులకు కూడా ఓటు హక్కు కల్పించాలని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెండిపల్లి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శివం కన్వెన్షన్ హాల్లో శనివారం పంచాయతీరాజ్ చాంబర్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సర్పంచుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాతినిధ్యం కల్పించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణమని అన్నారు. గ్రామాల్లో వివిధ కమిటీల పేరుతో సర్పంచేతరులను అధ్యక్షులుగా నియమిస్తూ సర్పంచుల అధికారాలను, గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని కమిటీలకు సర్పంచే ప్రధాన బాధ్యత వహించాలని పేర్కొన్నారు.జాయింట్ చెక్ పవర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ఆయా గ్రామ పంచాయతీలకే నేరుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే సర్పంచుల గౌరవ వేతనాన్ని ప్రస్తుతం ఉన్న రూ.6 వేల నుంచి



రూ.25 వేలకు పెంచాలని కోరారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన టీకే శ్రీదేవి అమలు చేసిన "గ్రీన్ చానల్" విధానాన్ని గుర్తు చేస్తూ, సర్పంచులు నేరుగా జిల్లా అధికారులకు సమస్యలు వివరించే అవకాశం కల్పించే విధంగా అన్ని జిల్లాల్లో ఆ వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి విజన్--2047, ప్రధాని నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యాలు విజయవంతం కావాలంటే గ్రామాల సమగ్ర అభివృద్ధే కీలకమని పురుషోత్తం రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో గద్వాల జిల్లా సర్పంచుల ఫోరం కన్వీనర్ రాజశేఖర్, వనపర్తి జిల్లా కన్వీనర్ శేఖర్ గౌడ్, నాగర్‌కర్నూల్ జిల్లా సర్పంచుల సంఘం నాయకురాలు వీరోజు సుప్రియతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష

**చిన్నంబావి జూలై 17 (ప్రజా జ్యోతి)**
మద్యం సేవించి వాహనాలు నడిపి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జరిమానా తో పాటు జైలు తప్పదని చిన్నంబావి ఎస్ఐ రామన్ గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఎస్సై రామన్ గౌడ్ తో పాటు సిబ్బంది కానిస్టేబుల్ రాంబాబు పార్వతి పాల్గొని నిర్వహించారు.సందర్భంగా ఎస్ఐ రామన్ గౌడ్ మాట్లాడుతూ.. వాహనాలు నడిపే డ్రైవర్లు వాహనాల యజమానులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారికి జరిమానా తో పాటు జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.

